ప్రజాజ్యోతి
ఖమ్మం
ఆదివారం 31-3-2024 పేజీలు : 6





## పారిశుద్ధ్య కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు డిమాండ్

6



# కాయ్ రాజా కాయ్!

- జిల్లాలో జోరుగా ఐపీఎల్ బెట్టింగ్
- ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా పందాలు
- గ్రామీణ ప్రాంతాలకూ పాకిన జూదం
- రూ.లక్షలు పోగొట్టుకుంటున్న యువత
- అప్పుల పాలై చివరకు ఆత్మహత్యలు

క్రికెట్.. యువతలో ఈ ఆట అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ ఇదొక క్రేజ్. నిన్నామొన్నటి వరకు కేవలం ఆడుకోవడానికే పరిమితమైన ఈ ఆట ఇప్పుడు బెట్టింగులకు కేంద్రంగా మారింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) పోటీలు ప్రారంభం కావడంతో బెట్టింగులు జోరందుకున్నాయి. యువతతో పాటు నడివయస్సు వారు సైతం బెట్టింగులకు అలవాటు పడుతున్నారు.

ఖమ్మం, మార్చి 30: క్రికెట్.. యువతలో ఈ ఆట అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ ఇదొక క్రేజ్. నిన్నామొన్నటి వరకు కేవలం ఆడుకోవడానికే పరిమితమైన ఈ ఆట ఇప్పుడు బెట్టింగులకు కేంద్రంగా మారింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) పోటీలు ప్రారంభం కావడంతో బెట్టింగులు జోరందుకున్నాయి. యువతతో పాటు నడివయస్సు వారు సైతం బెట్టింగులకు అలవాటు పడుతున్నారు. ఆన్‌లైన్‌తో పాటు నేరుగా రూ. వేలల్లో బెట్టింగులు వేస్తున్నారు. బెట్టింగుల మాయలో పడి యువత వ్యసనపరులుగా మారుతున్నారు. సులభంగా డబ్బులు సంపాదించాలనే దురాశతో అప్పులు చేసి మరీ రూ.వేలల్లో డబ్బులు పెడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. బెట్టింగుల మూలంగా వచ్చే దాని కంటే పోయేదే ఎక్కువ ఉండడంతో అప్పుల పాలవుతున్నారు. ఇంట్లో తెలియకుండా తెలిసిన వాళ్ల దగ్గర అప్పులు చేసి చివరకు నష్టం రావడంతో ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డ సందర్భాలు గతంలో చాలా ఉన్నాయి.

## ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిజిటల్ క్లాసులు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



3

## పోలింగ్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



6

చింతకాని. మార్చి 30 ప్రజా జ్యోతి రానున్న లోకసభ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి వీపీ గౌతమ్ తెలిపారు శనివారం మండల పరిధిలో గాంధీనగర్ కాలనీ పందెలపల్లి జగన్నాధపురం తిరుమలపురం నామవరం నరసింహపురం లచ్చగూడెం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు ఓటు వేసి ఎందుకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి చూసుకోవాలని మండల ఎన్నికల అధికారిని కోరారు ప్రతి పోలింగ్ కేంద్రాలలో మంచినీటి సదుపాయం మెడికల్ కిట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని ఆయా డిపార్ట్మెంట్లకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని కోరారు అనంతరం పందలపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి మాస్ కాఫీ జరగకుండా చూసుకోవాలని పరీక్షలను ప్రతి విద్యార్థి కష్టపడి చదివి రాయాలన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఏ రమేష్ బాబు ఎంపీడీవో రామయ్య ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ ఎస్సై ఎస్కే నాగుల్ మీరా ఏవో పల్లెల నాగయ్య ఏపీఎం తిరుమలరావు పంచాయతీ కార్యదర్శులు చారి రాధిక తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఎన్నికల మోడల్ అధికారులు తమ తమ విధులను
# సమర్థవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి మార్చి 30 ప్రజాజ్యోతి**
ఎన్నికల నోడల్ అధికారులు, తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా చేపట్టాలని, రాబోయే ఎన్నికలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో, ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, వందకు వంద శాతం సక్సెస్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందిలో ఓటు హక్కు ఇతర నియోజకవర్గాల్లో ఉంటే, వెంటనే తమ ఓటును ఫారం-8 ద్వారా మార్చుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వివిధ అనుమతుల కోసం దరఖాస్తులు సువిధలో 48 గంటల ముందుగా సమర్పించేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని ఏఆర్ఓ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్ లో అనుమతులకై సింగిల్ విండో కేంద్రం ఏర్పాటుచేయాలన్నారు. ఇవిఎం ల రవాణాకు అవసరం మేరకు 5 డిజిటి వాహనాలు సిద్ధం చేయాలన్నారు. సెగ్మెంట్ల పరిధిలో స్ట్రాంగ్ రూం లు సిద్ధం చేయాలన్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద బందోబస్తు ప్రణాళిక చేయాలన్నారు. అక్రమ నగదు, మద్యం, ప్రలోభాల జప్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి సేకరణకు చర్యలు తీసుకోవాలని, ఇంతవరకు వచ్చిన సామాగ్రి జాబితా, ఇంకనూ రావాల్సిన సామాగ్రి జాబితా సమర్పించాలన్నారు. పోలింగ్ సామగ్రి లో వెల్ ఫేర్ కిట్ కూడా ఇవ్వాలన్నారు. వచ్చే వారం అంతరాష్ట్ర సమన్వయ సమావేశం చేపట్టనున్నట్లు, అట్టి సమావేశానికి సంబంధిత అధికారులు హాజరవ్వాలన్నారు. అంతరజిల్లా సమన్వయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాల్లో పిఏ సిస్టం అమర్చాలన్నారు. ఎన్నికల్లో వాడే బస్సులకు జిపిఎస్ పరికరాల అమర్పులను పూర్తి చేయాలన్నారు. బఫర్ బస్సులను అందుబాటులో ఉంచాల న్నారు. ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదులు వచ్చేలా సి-విజిల్, 1950 నెంబర్లపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎస్వేచ్ఓ లు యువతతో సమావేశాలు ఏర్పాటు చేసి, సి-విజిల్ డౌన్లోడ్ లు చేయించాలని, యువతలో చైతన్యం తేవాలని అన్నారు. సువిధలో అనుమతుల విషయమై రోజువారి నివేదిక సమర్పించాలన్నారు. 5 మహిళా, 1 దివ్యా%శీ%గ, 1 యూత్ ప్రత్యేక పోలింగ్ కేంద్ర ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. సోషల్ మీడియా పై నిఘా పెట్టాలని, ఎన్నికల సంబంధ వదంతులపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలకల్పన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రూట్ మ్యాపులు, డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్ లే అవుట్ల సిద్ధం చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల ముద్రణ పూర్తి చేయాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపీఎస్ మౌనిక, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఉపాధ్యాయురాలు కొప్పుల విజయలక్ష్మి

### మండల విద్యాశాఖ అధికారి రామాచారి



**తిరుమలాయపాలెం, మార్చి 30, ప్రజాజ్యోతి :**
జాయినింగ్ రిటైర్మెంట్ ఇదే మండలంలో వివిధ పాఠశాలలో పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న కొప్పుల విజయలక్ష్మి ఉపాధ్యాయురాలను ఆదర్శంగా తీసుకొని సహ తోటి ఉపాధ్యాయులు పనిచేయాలని మండల విద్యాశాఖ అధికారి రామాచారి తెలిపారు మండల పరిధిలోని కుక్కల తండా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయురాలు కొప్పుల విజయలక్ష్మి ఆమె పనిచేసిన పాఠశాలలను తీర్చి తీర్చిదిద్దిన ఘనత ఆమెకే దక్కుతుందని ఆయన అన్నారు మండలంలో కొన్ని ప్రాంతాల్లో బస్సు సౌకర్యం లేనప్పటికీ ఎంతో క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరై విద్యార్థులను తీర్చిదిద్దటం లో ముందంజలో ఉన్నారని ఆయన అన్నారు అనంతరం ఉపాధ్యాయురాలు కొప్పుల విజయలక్ష్మి గుంతేటి వీరభద్రం దంపతులను ఘనంగా శాలువలతో సన్మానించారు అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, యుటిఎఫ్ మండల కమిటీ అధ్యక్షులు కెసియా, జనరల్ సెక్రెటరీ హుస్సేన్, పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, మండల కమిటీ అధ్యక్షులు కోప్పుల సుదర్శన్, అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మెట్టు వెంకటేశ్వర్లు, హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్, యూనిట్ ఆఫ్ మాల జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు, మండల కమిటీ అధ్యక్షులు గుజ్జ రామకృష్ణ, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గులగుంట్ల ఎల్లయ్య, ప్రముఖ వైద్యులు కేవీ కృష్ణారావు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రసాద్, జర్నలిస్టులు చిర్రా రవి, బాబురావు, శంకర్, ఉపాధ్యాయులు సతీష్, గుంటి లీల గ్రామ పెద్దలు బానోత్ బద్రి నాయక్, బానోత్ శ్రీను, పాండు బానోత్ రామ్ సింగ్, బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మడుపల్లి ప్రధానోపాధ్యాయులపై ఫోక్సో కేసు నమోదు

**మధిర మార్చి 30 ప్రజాజ్యోతి**
మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు పై పోక్సో చట్టం కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ సంధ్య ఒక ప్రకటనలో తెలిపారు . ఈనెల 27వ తేదీన పాఠశాల ప్రధానోపాధ్యాయులు 9 మరియు 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు మీడియాకి చెప్పారు. దీనిపై బాధిత విద్యార్థినీలు నుండి ఎటువంటి ఫిర్యాదులు అందకపోవటంతో టౌన్ పోలీసులు కేసు నమోదు చేయలేదు. ప్రధానోపాధ్యాయుల అసభ్య ప్రవర్తనపై పలు పత్రికల్లో వార్త ప్రచురితం అయింది. దీనికి స్పందించిన ఫోక్సో అధికారులు శనివారం మడుపల్లి పాఠశాలకు వెళ్లి రహస్యంగా 8 మరియు 9వ తరగతి చదువుతున్న విద్యార్థునీలను విచారణ చేపట్టారు.

## రైతుబంధు నిధులు విడుదలపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు

**ఖమ్మం ప్రతినిధి మార్చి 30 ప్రజాజ్యోతి :**



రైతుబంధు నిధులు విడుదలపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు తెలంగాణలో 2023-24 యాసంగికి సంబంధించి ఈరోజు వరకు 64,75,819 మంది రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇప్పటికే 92.68 శాతం మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ అయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క ఏడాది రైతుబంధు నిధులు 3 నెలల కంటే తక్కువ రోజులలోనే జమ చేయడం జరగలేదన్నారు. వ్యవసాయ పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## వేసవి తాపానికి మజ్జిగ దివ్య ఔషధం

**ఖమ్మం మార్చి 30 ప్రజాజ్యోతి**



వేసవిలో డైలీ మజ్జిగ తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మజ్జిగలో విటమిన్ బి 12, కాల్షియం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే కెలరీలు, కొవ్వు శాతం కూడా తక్కువ. కాబట్టి బరువు తగ్గాలనుకునేవారికి ఇదొక మంచి డ్రింక్ గా ఉపయోగపడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఉబ్బరం, గ్యాస్ ట్రబుల్, వాంతులు వంటి సమస్యల నుంచి దూరం చేస్తుంది. శరీరాన్ని చల్లగా ఉంచుతుందని నిపుణులు చెబుతున్నారు.

## ఖమ్మం అసెంబ్లీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు



**ఖమ్మం ప్రతినిధి మార్చి 30 ప్రజాజ్యోతి :**
భారతీయ జనత పార్టీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఆధ్వర్యంలో ఖమ్మం బిజెపి కార్యాలయంలో అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినోద్ రావు కార్యకర్తలతో రానున్న ఎన్నికల్లో పార్టీ కార్యాచరణ గురించి చర్చించారు. వారి నుండి విలువైన సలహాలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి కార్యకర్త బాధ్యతగా గెలుపే లక్ష్యంగా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంట్ స్థానం నుండి మనం గెలిస్తే, కేంద్రం నుండి అధిక నిధులు తెచ్చుకొని, ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని నాయకులకు కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా , అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ,పార్లమెంట్ ప్రభారీ శ్రీకాంత్, బీజేపీ రాష్ట్ర నాయకులు సాగర్,జిల్లా జనరల్ సెక్రటరీ శ్యామ్ రాథోడ్,ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర, ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి,జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్ర శేఖర్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి రవీంద్ర,అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య,మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత,బీజేపీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్ , తాజునోత్ భద్రం నాయక్, కుమిలి శ్రీనివాస్ పొట్లపల్లి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### న్యాయబద్ధమైన ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వహించాలి : సిహెచ్ వెంగమాంబ

ఖమ్మం ప్రతినిధి మార్చి 30 ప్రజాజ్యోతి




స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యతను నెరవేర్చాలని ఖమ్మం సర్కిల్ సహాయ కార్మిక అధికారిణి సిహెచ్. వెంగమాంబ తెలిపారు. శనివారం స్థానిక రోటరీ క్లబ్ నందు కార్మిక శాఖ ఆధ్వర్యంలో టూ వీలర్ మెకానిక్ ఓనర్స్, వర్కర్స్ అసోసియేషన్ సభ్యులకు లోకసభ-2024 ఎన్నికలపై సహాయ కార్మిక అధికారిణి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సహాయ కార్మిక అధికారిణి మాట్లాడుతూ, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సి-విజిల్, ఓటర్ హెల్ప్ లైన్ పై కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్మికులచే సి-విజిల్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ డౌన్లోడ్ చేయించుట జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి పివికె. శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి మార్చి 30 ప్రజాజ్యోతి



గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, చింతకాని మండలంలోని గాంధీనగర్, పందిళ్లపల్లి, జగన్నాధపురం, నామవరం, తిరుమలపురం, నర్సింహాపురం, లచ్చగూడెం గ్రామాల్లో పర్యటించి, త్రాగునీటి సరఫరాపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం త్రాగునీటి సరఫరా, బోర్లు, ఓపెన్ బావులు, నీటి వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి విషయమై క్రొత్త బోర్లు, పైప్ లైన్, మోటార్ల మరమ్మతులు తదితరాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. బోరుబావులు, పాత త్రాగునీటి వనరులు పునరుద్ధరించాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, చింతకాని తహసీల్దార్ రమేష్, ఎంపిడివో రామయ్య, అధికారులు తదితరులు ఉన్నారు.

### డా" శీలంస్ ఎడ్యుకేషనల్ సొసైటీ తెలంగాణ విద్యారణ్య హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్ వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్ మార్చి 30 ప్రజాజ్యోతి : ఖమ్మం నగరంలో ముస్తఫా నగర్ డా" శీలంస్ ఎడ్యుకేషనల్ సొసైటీ తెలంగాణ విద్యారణ్య హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్ వేడుకలు ఘనంగా జరిగాయి . స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కె.అఫ్జల్ పాషా మరియు కరస్పాండెంట్ శ్రీమతి శీలం శ్రీవిద్య వారి ఆధ్వర్యంలో లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డా" శీలమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శీలం పాపారావు , మాజీ కార్పొరేటర్ మందడపు మనోహర్ , శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్ , ప్రముఖ అడ్వకేట్ కొల్లిపాక శ్రీదేవి , సిటీ కేబుల్ వ్యవస్థాపకులు టీ .రామకృష్ణ , డాక్టర్ షేక్ ఏడుకొండలు , సొసైటీ వైస్ చైర్మన్ శీలం నాగరాజు లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండే పిల్లలకు మంచి గుణాలు అలవాటుపరచి మంచి మార్గంలో నడిపించాలని , సెల్ ఫోన్లకు మరియు టీవీలకు దూరంగా ఉంచాలని అలాగే పిల్లలకు విద్యపై మక్కువ కలిగే విధంగా తల్లిదండ్రులు చూడాలని సూచించారు . పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి విద్య అని తెలియజేశారు .ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఏకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు , గోల్డ్ మెడల్స్ , ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం అతిథులను ఘనంగా సత్కరించడం జరిగింది . ఈకార్యక్రమంలో లో స్కూల్ టీచర్స్ , సిబ్బంది మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.

# అత్యవసర విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి

## జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మార్చి 30 ప్రజాజ్యోతి



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు, పోలింగ్ నాడు అత్యవసర సేవల విధులు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పన పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ లు సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, వీరి కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద తప్పనిసరిగా ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ నాడు జిల్లాలో ఎన్నికలు విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది పేరు, ఎంప్లాయి కోడ్, హోదా, మొబైల్ నెంబర్, ఓటరు వివరాలు, అసెంబ్లీ సెగ్మెంట్ వివరం, ఓటరు జాబితాలో పార్ట్ %డ% సీరియల్ నెంబర్, ఓటరు గుర్తింపు కార్డు నెంబర్ మొదలగు వివరాలు రూపొందించాలని, పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతుల నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ లో ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు వినియోగించు కోవాలో అనే అంశం ఎస్.ఎం.ఎస్. ద్వారా పంపడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసిందని అన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు. ఏప్రిల్ 29 నాటికి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు సమర్పించాల్సి ఉంటుందని, ఫారం 7ఏ ను సీ.ఈ.ఓ కార్యాలయం ధ్రువీకరించిన తర్వాత ఏప్రిల్ 30 నుంచి మే1,2024 వరకు రిటర్నింగ్ అధికారి స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ లను ప్రింట్ చేయాలని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3న, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బందికి సైతం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన రవాణా సేవలు, మీడియా, విద్యుత్, బిఎస్ఎన్ఎల్ పోస్టల్ టెలిగ్రామ్ ఆర్టీసీ అగ్నిమాపక సేవలు ట్రాఫిక్ పోలీస్, మొదలగు అత్యవసర శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు ఫారం 12డి సమర్పించాలని, సదరు దరఖాస్తులను పరిశీలించి రిటర్నింగ్ అధికారి ఏప్రిల్ 24 నాడు ఆమోదించిన దరఖాస్తులకు ఎస్ఎంఎస్ ద్వారా ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం పై సమాచారం అందిస్తారని, మే 3 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద వారి ఓటు హక్కు వినియోగించుకోవచ్ ని అన్నారు.

# ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిజిటల్ క్లాసులు చేపట్టారు : జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



ఖమ్మం ప్రతినిధి మార్చి 30 ప్రజాజ్యోతి

ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిజిటల్ క్లాసులు చేపట్టాలని, పాఠశాలలకు సరఫరా చేసిన ఐఎఫ్పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్) లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, చింతకాని మండలం నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు చేపడుతున్న డిజిటల్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 3, కస్తూరిబా బాలికల విద్యాలయాలకు 6 చొప్పున, ఉన్నత ప్రాథమికొన్నత పాఠశాలలకు ఒకటి చొప్పున ఐఎఫ్పి లను పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠాల బోధన, డిజిటల్ తరగతుల ద్వారా సులభంగా అర్థం అవుతుందని, ఉపాధ్యాయులకు బోధన కూడా సులువు అవుతుందని ఆయన తెలిపారు. అంతకుముందు కలెక్టర్, పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో మౌళిక సదుపాయాలకల్పన ను తనిఖీ చేశారు. పరీక్షలకు సంబంధించి జవాబుపత్రాల రవాణా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, చింతకాని మండల తహసీల్దార్ రమేష్, ఎంపిడివో రామయ్య, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎస్బిఐ సౌజన్యంతో పాఠశాలలకు మౌలిక సదుపాయాల కల్పన



**కారేపల్లి,మార్చి30, ప్రజాజ్యోతి:** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముందుకు వచ్చింది కారేపల్లి ఎస్బిఐ బ్యాంక్. సింగరేణి మండల పరిధిలోని గేట్ పోలంపల్లి,భాగ్యనగర్ తండా,ఉసిరికాయలపల్లి,గుట్ట కింద గుంపు స్కూల్లకు బ్యాంక్ అధికారులు శనివారం కంప్యూటర్లు, ప్యూరిఫైడ్ వాటర్ సెట్టు,బెంచీలు, టేబుల్స్,కుర్చీలు,బుక్స్ రాక్స్ ను అందజేశారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చినట్లు ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ శుక్ల,డిప్యూటీ మేనేజర్ ప్రభాకర్ రావులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,గ్రామస్తులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి మౌనికసలు యాలు కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్, జి.విజయకుమార్,చీఫ్ మేనేజర్ రబవరన్,స్కూల్ హెచ్ఎం రాంబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శిలు వాంకుడోత్ కుమార్,రవికుమార్, సురేష్,పోలంపల్లి మాజీ సర్పంచ్ బద్రు నాయక్,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ భానోత్ లావణ్య,బన్సీలాల్,ఎట్టి రామారావు, బ్యాంకు సిబ్బంది ఎట్టి నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ సీటును తెదేపాకు కేటాయించాలని వినతి

## తెదేపా నేత రావూరి రవి ప్రసాద్



**తల్లాడ, మార్చి 30 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రులు, తెలుగుదేశం పార్టీ నాయకులను ఖమ్మంజిల్లా తల్లాడ మండలానికి చెందిన తెదేపా తల్లాడ మండల కన్వీనర్ రావూరి రవి ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం వారిని కలిశారు. ఈ సందర్భంగా రవిప్రసాద్ మాట్లాడుతూ దేవినేని ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, బుద్దా వెంకన్నలను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడును కలిసేందుకు వచ్చామని, ఆయన బిజీగా ఉండటం వల్ల మాజీ మంత్రులను కలిసినట్లు వెల్లడించారు. తెలంగాణలోని ఖమ్మం పార్లమెంట్ టికెట్ ను తెదేపా అభ్యర్థికి ఇవ్వాలని వినతి పత్రం అందించినట్లు పేర్కొన్నారు. ఏపీలో కూటమి ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని, రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా తెదేపాకు పూర్వవైభవం వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు నారపోగు ప్రసాదు, సిద్దు, రావూరి సీతారామయ్య, తదితరులు ఉన్నారు.

# ఈరోజు తో ఇంటి పన్ను పై వడ్డీ రాయితీ గడువు ముగియనుంది

జిల్లా కలెక్టర్ వి పి గౌతం.



**ఖమ్మం ప్రతినిధి మార్చి 30 ప్రజాజ్యోతి** ఇంటి పన్ను వడ్డీపై రాయితీకి నేటితో గడువు ముగియనుందని, ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకనూ ఇంటి పన్ను కట్టాల్సిన వాళ్ళు ఉంటే నేటి (ఆదివారం) ఉదయం ఏడు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నగర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన కౌంటర్లలో బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్ లోను ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని ఖమ్మం నగరం ప్రజలందరూ ఉపయోగించుకొని ఇంటి పన్ను చెల్లించాలని కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నష్టపోయిన రైతులకు

# పరిహారం చెల్లించాలి

## బీజేపీ మండల అధ్యక్షులు ఆపతి రామారావు



తల్లాడ, మార్చి 30 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని గూడూరు గ్రామంలో ఎక్కిరాల వెంకటేశ్వర్లు అనే రైతు తన పొలంలో వరి సాగు చేశారు. ఈ వరి విత్తనాలను ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని సాయిరాం స్వీట్స్ హెచ్ఎంటి వరి విత్తనాలను వినాయక కంపెనీ వారివి తీసుకొని వచ్చి గత జనవరిలో ఎదజల్లే పద్ధతిపై సాగు చేశారు. ఈ రైతు వ్యవసాయ అధికారుల సూచనల ప్రకారం తన పొలాన్ని సాగు చేస్తున్నాడు. ఇప్పటివరకు వేపుగానే పెరిగినటు వంటి వరి ప్రస్తుతం ఈనక దశ వచ్చిన తరువాత మూడు నాలుగు రకాలుగా ఈనుతుంది. 90శాంతం బెరుకులతో అనిచ్చిత పరిస్థితిలో ఆ వరి ఉన్నది ఒక మొక్క ఈయన అర్రు వంచేదశలోఒక మొక్క పొట్ట దశలో ఉన్నది. ఇంకో మొక్క ఈయనకి దశలో ఈ విధమైనటువంటి ఎగుడుదిగుడు పద్ధతిలో వరి ఈనుతూ ఉన్నది. ఈ విధంగా ఉండటం వలన వరి అనుకున్నంత దిగుబడి రాదు. కనీసం ఎకరానికి పది బస్తాలైన దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. ఈ రైతు పూర్తిస్థాయిలో పెట్టుబడి పెట్టడం జరిగినది పెట్టుబడి ఎకరానికి సుమారుగా 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టడు. ఈ ఈ రైతుకు బ్రతుకుదురువే ఆ పొలం వరిసాగు. రైతు తీవ్రమైనటువంటి ఆందోళనకు గురవుతున్నాడు. రైతుకు ఈ విధంగా ఉంటే కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితిలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో భాజాపా మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, ఎల్లంకి సుధాకర్, రైతులు ఎక్కిరాల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# జామే మసీదులో పండ్లు పంపిణీ

**కారేపల్లి, మార్చి30, ప్రజాజ్యోతి**



రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా సింగరేణి బస్టాండ్ సెంటర్లోని ప్రముఖ డాక్యుమెంట్ రైటర్ గంగర బోయిన యాదగిరి సింగరేణి గ్రామంలోని జామా మసీదులో పండ్లు, ఖర్జూరాలు అందజేశారు. రంజాన్ ఉపవాస దీక్షలు అనంతరం ఇఫ్తార్ విందు లో భాగంగా ఉపవాస దీక్షలు చేస్తున్న సుమారు 130 మంది ముస్లిం సోదరులకు అవసరమైన పండ్లను జామే మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మునీరుద్దిన్ పటేల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అల్లా అందరిని చల్లగా చూడాలని, ఇలాంటి కార్యక్రమం చేపట్టిన యాదగిరి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అల్లా దీవెనలు ఉంటాయని ఈ సందర్భంగా మునిరుద్దీన్ పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ షఫీ, కార్యదర్శి ఎం డి యాకుబ్ అలీ, కమిటీ సభ్యులు మతిన్, తాజుద్దీన్, గంగరబోయిన సాయి పూర్ణారావు, తెలుగుదేశం నాయకులు దూదిపాళ్ల భాస్కరరావు, చిన్ని ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపూడి కుటుంబాన్ని పరామర్శించిన ఉమాశంకర్



**కారేపల్లి,మార్చి 30, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోనిగేట్ కారేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుడిపూడి నర్సయ్య మాతృమూర్తి వెంకటరామమ్మ(90) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.శనివారం తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్ గుడిపూడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వెంకటరామమ్మ మృతి ఘటనను అడిగి తెలుసుకుని,కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పిస్తూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఎంపిటిసి వెంట కాంగ్రెస్ నాయకులు సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య,గేట్ కారేపల్లి మాజీ ఉపసర్పంచ్ వల్లభనేని చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు సాయిని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు,ఎన్ఆర్ఐ గుడిపూడి తిరుమలరావు,దుగ్గినేని రామారావు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్‌కు నర్సింగ్ శ్రీనివాస్ పదివేల వితరణ



**కారేపల్లి, మార్చి 30 ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు కారేపల్లి ప్రెస్ క్లబ్ కు పదివేల రూపాయలు వితరణ గా అందజేశారు. శుక్రవారం సీఎం పిఆర్ఓ దూదిపాళ్ళ విజయ్ కుమార్ సన్మాన సభలో ఆయన ఈ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కు 10 వేల రూపాయలు వితరణ చేసిన న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు జర్నలిస్టుల సమస్యలు తెలిసిన మంచి మనసున్న మహారాజు అని కొనియాడారు . కార్యక్రమంలో ఎంపీపీ శకుంతల, జడ్పిటిసి వాంకుడోత్ జగన్, మండల పాత్రికేయులు అనంతారపు వెంకటాచారి, పాలిక శ్రీనివాస్, కొండపల్లి వెంకటేశ్వర్లు, కొత్తూరి శ్రీనివాస్, దమ్మాలపాటి కృష్ణ, తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, చిన్ని ప్రవీణ్ కుమార్, గుడెల్లి శ్రీనివాసరావు, బాదావత్ రాము, ముక్క వెంకటేశ్వర్లు, కందుల ప్రసాదరావు, జంగా నరేష్, బానోత్ బాలు నాయక్ ,పాల్గొన్నారు.

## శిక్షణ కానిస్టేబుల్స్‌కు విధులపై అవగాహన



**ముదిగొండ మార్చి 30(ప్రజాజ్యోతి)**
ముదిగొండ పోలీస్ స్టేషన్లో శిక్షణ కానిస్టేబుల్స్ కు ఎస్సై గజ్జెల నరేష్ విధులు,వివిధ అంశాలపై శనివారం అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో కానిస్టేబుల్స్ బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. ప్రజలకు రక్షకభటులుగా నిలవాలని శిక్షణ కానిస్టేబుల్స్ కు ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్ వద్ద ట్రాఫిక్ జామ్

**వాహనాల రాకపోకలకు ఇబ్బందులు.**
**ఆందోళనలో వాహనదారులు,ప్రయాణికులు**



**ముదిగొండ మార్చి 30(ప్రజాజ్యోతి)**
మండలపరిధిలో వనంవారికిష్టాపురం గ్రామ సమీపాన మంజునాథ ఫంక్షన్ హాల్,వెంకటేశ్వర కళ్యాణ మండపం వద్ద శనివారం ట్రాఫిక్ జామ్ అయింది.దీంతో ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి.కళ్యాణ మండపానికి వాహనాల పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఫంక్షన్కు వచ్చిన వాహనదారులు ప్రధాని రహదారికి అనుకొని వాహనాలు పార్కింగ్ చేయటంతో జగ్గయ్యపేట,వల్లభి,ముదిగొండ, ఖమ్మం వెళ్లే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ముదిగొండ-వల్లభి వెళ్లే బిటి రహదారిలో వివికేపురం గ్రామానికి వెళ్లే మూలమలుపు వద్ద నిర్మించిన ఫంక్షన్ హాల్ యజమాని ప్రహరీ గోడ ఆర్అండ్బి రహదారి ఆనుకొని నిర్మాణం చేయటంతో ఫంక్షన్ జరిగిన ప్రతిసారి వాహనాలు రోడ్డు అనుకోని పార్కింగ్ చేయటంతో ఈరహదారిలో వాహనాలు రాకపోకలకు అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు.ఫంక్షన్ హాల్ యజమాని ప్రహరి గోడను ఆర్అండ్బి రహదారిలో నిర్మాణం చేసిన అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు ప్రయాణికులు ఆరోపించారు.వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పోలీస్,ఆర్అండ్బి శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రానైట్ ఫ్యాక్టరీలో సెల్ ఫోన్స్ చోరీ

**ముదిగొండ మార్చి 30(ప్రజాజ్యోతి)**
ముదిగొండ పారిశ్రామిక ప్రాంతంలో జగదాంబ స్టోన్స్ గ్రానైట్స్ పరిశ్రమలో శుక్రవారం అర్ధరాత్రి వేళలో ముఖానికి ముసుగు ధరించి గుర్తుతెలియని వ్యక్తి గ్రానైట్లో చొరబడి కార్మికులు నిద్రిస్తున్న మంచం పక్కన మూడు సెల్ ఫోన్స్ ను ఎత్తుకెళ్లాడు.



# క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**- మత సామరస్యతను కాపాడే బాధ్యత మనది**
**- ఘనంగా రన్ ఫర్ జీసస్ - ఎస్సై షేక్ షాకీర్ - ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్**



**కల్లూరు మార్చి 30(ప్రజాజ్యోతి):** మతసామరస్యతను కాపాడాలని దేశ పౌరులుగా అట్టి బాధ్యత మన మీద ఉన్నదని ఎస్సై షేక్ షాకీర్,ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మండల ఐక్య క్రైస్తవ సమైక్య ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ను శనివారము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై షేక్ షాకీర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు మార్గంలో నడవకుండా ఏసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని ఆయన అన్నారు.క్రైస్తవ ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే,ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ మాట్లాడుతూ యేసు క్రీస్తు యొక్క సిలువ మరణ పునరాద్ధానములను ప్రకటిస్తూ యేసు కొరకు పరిగెత్తుట రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఏసు క్రీస్తు ప్రభువు మరణం ద్వారా సర్వ మానవాళికి పాప క్షమాపణ కలిగిందని అన్నారు.ఏసుక్రీస్తు ప్రభువు వారు నేర్పించిన బోధ ప్రేమ,శాంతి,సమాధానము దేశంలో నెలకొల్పబడాలని అందుకు క్రైస్తవులందరూ ప్రార్థించాలని తెలియజేశారు. రాష్ట్రాలలో పలుచోట్ల క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని క్రైస్తవులు ఐక్యంగా ఉంటూ జరుగుతున్న దాడులను అందరు ముక్తకంఠంగా ఖండించాలని తెలిపారు.క్రీస్తు ప్రేమను తెలియజేస్తున్న క్రైస్తవుల పై ఎందుకు దాడులు చేస్తున్నారో అర్థం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దేశము,రాష్ట్ర క్షేమం కొరకు ప్రార్థించాలని కోరారు.అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ,ఎన్సిసి,టిసిసి సంయుక్తంగా నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఎన్ఎస్పి క్రాస్ రోడ్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది.ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఎస్ఐ షాకీర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.కార్యక్రమం అధ్యంతం క్రైస్తవ మత పెద్దల ప్రార్థనలతో అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి.నిర్మల్ కుమార్, ఏఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి దేవిడ్ రాజు,మండల అధ్యక్షులు టి.ఎబినేజర్,గౌరవ అధ్యక్షులు టి.సంజీవరావు, ఉపాధ్యక్షులు పి. దయాకర్,కార్యదర్శి ఎం.జాన్ పరంజ్యోతి,కె.మహేష్ ,కె.మెషక్, దాసరి నతానియల్,దేవ సహాయం,ఎం.కెనడీ రాజ్,సమర్పన్ పాల్,స్టీవెన్, రాజశేఖర్,సుందర్ రాజు, దాసన్న,పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# సింగరేణి సెక్యూరిటీ జమేధర్ శ్రీనివాస్ రావు పదవి విరమణ



**సత్తుపల్లి, మార్చి 30:(ప్రజాజ్యోతి)**
సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ మైన్ లో ఆరు సంవత్సరాలు సెక్యూరిటీ జమేదార్ గా విధులు నిర్వర్తించి శనివారం పదవి విరమణ పొందిన నల్ల శ్రీనివాసరావు దంపతులను ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహ్లాద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఆస్తులను కాపాడడంలో, తోటి ఉద్యోగులతో శ్రీనివాసరావు ప్రవర్తన తీరును పి.ఓ ప్రశంసించారు. సెక్యూరిటీ సీనియర్ ఇన్స్పెక్టర్ అజాముద్దీన్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన శ్రీనివాస్ రావు కు జ్ఞాపికను అందజేసి అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ దక్షిణామూర్తి, ప్రాజెక్టు మేనేజర్ (ఆపరేషన్) దుర్గాప్రసాద్, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాస్, సెక్యూరిటీ జమేదర్ దేవదానం, విజయేందర్,గార్డ్ లు రవీందర్ రెడ్డి, జోసెఫ్, పి.నారాయణ, కనకయ్య, కె.యస్.వి.వి నారాయణా, అయాజ్, సుధాకర్, బాజిత్, కుమార్, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ప్రజారంజక పాలన

**గ్యారంటీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం**



**కారేపల్లి,మార్చి30, ప్రజాజ్యోతి:**
కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నచ్చడంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరామని కరేపల్లి సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోషయ్య తెలిపారు.ఇటీవలే వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన రోశయ్య శనివారం మీడియాతో ముచ్చటించారు.ప్రజల సంపూర్ణ మద్దతుతో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా రంజక పాలనను కొనసాగిస్తుందని అన్నారు.అభివృద్ధి సంక్షేమం పేరుతో ఎన్నికల హామీలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఇది ప్రజల ప్రభుత్వమని నిరూపిస్తుందని అన్నారు. పరిపాలనలో తనదైన మార్కును చూపిస్తూ ప్రజా పాలన గ్రామ సభల ద్వారా నేరుగా సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకున్నారని అన్నారు.మహిళలను చైతన్యపరిచే దిశలో ప్రత్యేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం శుభ పరిణామం అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే దిశగా మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో శక్తివంచన లేకుండా పనిచేస్తామని అన్నారు.యువత పై ప్రత్యేక దృష్టిని సారించి కాంగ్రెస్ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల్లో విస్తృత ప్రచారాన్ని చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.

# పలు ప్రైవేట్ కార్యక్రమాలలో పాల్గొన్న బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



**ఖమ్మం మార్చి 30 ప్రజాజ్యోతి :** ఖమ్మం పట్టణంలోని అనుముల లింగారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన దళిత మోర్చా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కోటమర్తి వెంకట్ సోదరుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోద్ రావు. అక్కడనుండి59వ డివిజన్ దానవాయిగూడెం లో నూతనంగా నిర్మాణం చేయనున్న శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థాన శంకుస్థాపన సందర్భంగా శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా, ఖమ్మం పట్టణంలోని 59వ డివిజన్ దానవాయిగూడెంలో గల యాదవ కమ్యూనిటీహాల్ లో జరిగిన బీజేపీ అర్బన్ టౌన్ జనరల్ సెక్రటరీ ఏపూరి నాగేశ్వర్ రావు సోదరుడి కూతురి వివాహం లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మం పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ ఐడిఏ కొండాయి గూడెంలో శ్రీ అంకమ్మ ,శ్రీ మహాలక్ష్మమ్మ ,శ్రీమద్ది రావమ్మ , శ్రీ ముత్యలమ్మ అమ్మవార్ల విగ్రహ పునః ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్నారు.ఖమ్మం పట్టణంలోని శ్రీరామగిరి ప్రాంత రామాలయంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా, 8వ డివిజన్ బాలపేటలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు భూక్యా కృష్ణ రాథోడ్ని వారి స్వగృహంలో కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన స్థానిక గిరిజన రైతులతో వారి భూసమస్యలను తెల్సుకుని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ దొంగల సత్యనారాయణ దుద్దుకూరు వెంకటేశ్వర్లు అల్లిక అంజయ్య ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి అనంత ఉపేందర్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ గజ్జల శ్రీనివాస్ డికొండ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర శ్రీ వేణుగోపాల స్వామి గీతా మందిరం నూతన పాలకమండలి ఎన్నిక

**మధిర మార్చి 30 ప్రజాజ్యోతి**

చెరుకుమల్లి వారి వీధిలోనున్న శ్రీ వేణుగోపాల స్వామి గీతామందిరం పాలకమండలి నూతన కమిటీని శుక్రవారం సాయంత్రం గీతామందిరంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలకమండలి అధ్యక్షునిగా గొండేల సూర్యప్రకాశరావు, ఉపాధ్యక్షునిగా మహంకాళి రామకృష్ణ తిలక్, ప్రధాన కార్యదర్శిగా గోనుగుంట్ల వెంకట మాణిక్యాలరావు, కోశాధికారిగా వేమూరి సునీల్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి మాజీ అధ్యక్షులు కర్లపూడి వాసు, సభ్యులు ఈదర మోహన్ రావు, గూడెల్లి సత్యనారాయణ, కపిలవాయి జగన్ మోహన్ రావు, నెలకుదిటి వెంకటేశ్వరరావు, మహంకాళి శ్రీనివాసరావు, ముత్తవరపు వెంకటయ్య, కోమటీడి శ్రీనివాసరావు, కళ్యాణం సుబ్బారావు, చెరుకూరి నాగార్జున తదితరులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. పాలకమండలి మాజీ అధ్యక్షుడు కర్లపూడి వాసు మాట్లాడుతూ, గీతా మందిరం నిర్మాణంలో, తదనంతర ఆలయ నిర్వహణకు కావలసిన శక్తి సామర్థ్యాలు తనకు ప్రసాదించిన శ్రీ రాధా సమేత కృష్ణ భగవానునికి మనఃపూర్వక నమస్కారాలు తెలుపుకున్నారు. తనకు సహకరించిన పాలకవర్గ సభ్యులందరికీ కర్లపూడి వాసు



పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. నూతన పాలకమండలి అధ్యక్షుడు గొండేల సూర్యప్రకాశరావు, మహంకాళి రామకృష్ణ తిలక్, కార్యదర్శి గోనుగుంట్ల వెంకట మాణిక్యాలరావు, కోశాధికారి వేమూరి సునీల్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా తమను ఎన్నుకున్నందుకు పాలకమండలి మాజీ అధ్యక్షులు కర్లపూడి వాసు, యితర సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పూర్తి స్థాయి కమిటీని త్వరలోనే ఏర్పాటు చేస్తామని నూతన అధ్యక్షుడు తెలిపారు వారి వెనుక పట్ల మధిర పట్టణ పుర ప్రముఖులు ప్రజలు భక్తులు వారికి అభినందనల శుభాకాంక్షలు తెలిపారు

# దోషులపై చర్యలు లేవు, పేదల పై ప్రతాపం ఏంది ? ఆర్డిఓ కు సిపిఐ సూటి ప్రశ్న

**ఖమ్మం మార్చి 30 ప్రజాజ్యోతి :** ఖమ్మం కార్పొరేషన్ పరిధి లో రఘునాథపాలెం మండలంలో పేదప్రజల పై ప్రతాపం చూపిస్తూ ఇల్లులు షెడ్లు కూల్చివేయటం హీనమైన చర్యన్ని సిపిఐ తీవ్రంగా విమర్శించింది. ఈ రోజు సిపిఐ ప్రతినిధి బృందం ఆర్డీవో కి వినతిపత్రం ఇచ్చే



ప్రయత్నం చేశారు. ఈ విషయంపై కోర్టులో కేసు నడుస్తున్నందున సూపెరడెంట్ సయ్యేద్ రెహమాన్ కి అందించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం వివరిస్తూ అధికారులు మేలుకోవటం మంచిదే అని, ఇన్నాళ్లు ఎందుకు నిద్ర అవస్థలు ఉన్నారని, కొందరితో కుమ్మకై ఇష్టంవచ్చినట్టు డబ్బు దన్నుకున్నారని, పేదలను కొనుక్కొని లేదా వారి వారసులు ఇళ్లలు కట్టుకుంటే దౌర్జన్యం చేయటం ఎందని, సలాం ప్రశ్నించారు. ఫ్రీడమ్ ఫైటర్ ఎవరు వాళ్ల బంధువులు, అవసరానికి అమ్ముకొని ఉండవచ్చు. విచారణ చేయకుండా పిచ్చోడి చేతికి రాయి దొరికినట్టదొరికి చందంగా ఈ రకమైన చర్య సరైనిది కాదని క్రింద స్థాయి నుంచి అధికారులు మామూళ్ల మత్తులో మునిగి పేదల భూములు అమ్ముకున్నారని, వాళ్లపై ఎందుకు చెర్యలు తీసుకోవటం లేదని, అధికారుల అండ దండలు లేకుండా ఇష్టం వచ్చి నట్లు దొంగ పత్రాలు సృష్టించి స్థలాలు అమ్ముకోవడం జరిగిందన్నారు. ఈ అమ్మకాల విషయంలో అధికారుల పాత్ర ఉందని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని పేదలకు న్యాయం చేయాలని వారికి అన్ని సౌకర్యాలు కల్పించి, ఇల్లు కట్టుకొనే సమయాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని, సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివ రెడ్డి,3టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శేషిధర్, %౦౧% చానా, జ్వాలా నర్సింహారావు, %౦౧% రెహమాన్, %౧తీ% ఖాసీం పాషా, రాజు తదితరులు పాల్గున్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు డిమాండ్**



**మధిర మార్చి 30 ప్రజాజ్యోతి**

ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు కాంట్రాక్టర్ తో పాటు అధికారులను డిమాండ్ చేశారు. శనివారం ఏరియా హాస్పిటల్ ను ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ కార్మికులతో మాట్లాడారు. నెలకు 12 వేల రూపాయలు చెల్లించాల్సి ఉన్న కేవలం 8 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నట్లు ఆయన దృష్టికి వచ్చిందని తెలిపారు. జీతం కూడా 8 నెలల నుండి కాంట్రాక్టర్ చెల్లించడం లేదని విషయం తేలిందన్నారు. వాస్తవానికి రాష్ట్రంలోని ఏ ఏరియా హాస్పిటల్ లో పనిచేసే పారిశుద్ధ కార్మికుల కైనా 15 వేల రూపాయల వేతనం ఇవ్వాలని అందులో పీఎఫ్ ఈఎస్ఐ కటింగ్స్ 3000 పోగా మిగిలిన 12 వేల రూపాయలు జీతాన్ని చేతికి ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ కాంట్రాక్టర్ చేతివాటం చూపించి మధిరలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు 8000 ఇవ్వటం బాధాకరం అన్నారు . త్వరలో వీరి సమస్యలపై ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించననునట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. పారిశుద్ధ్య కార్మికుల జీతం చాలా తక్కువగా ఉంటుందని వాస్తవానికి కాంట్రాక్ట్ అండ్ ఎబాల్షన్ యాక్ట్ 1970 ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల శాలరీలో బేసిక్ ను కాంట్రాక్టు ఎంప్లాయిస్ కు అన్వయించాలని కానీ ఇక్కడ ఇష్టారీతిన జీతాన్ని నిర్ణయించడం జరిగిందన్నారు. తద్వారా నెలకు 25వేల రూపాయలు రావలసిన వాళ్లు కేవలం 15 వేల రూపాయల మాత్రమే పొందుతున్నారని, మధిర ఏరియా హాస్పిటల్ లో అదికూడా ఇవ్వకపోవడం దారణమన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు రాజు, మోహన్ కుమార్, సతీష్ ,యామిని, సువాసిని, పవిత్ర ,ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాయ్ రాజా కాయ్!

(మొదటిపేజీ తరువాయి)

క్రికెట్ బెట్టింగుల కోసం ఆన్‌లైన్‌లో విచ్చలవిడిగా యాప్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ యాప్స్‌పై నిఘా ఉండకపోవడంతో బెట్టింగ్‌రాయుళ్లకు అనుకూలంగా మారింది. ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులతో పాటు నిరుద్యోగులు సైతం క్రికెట్ బెట్టింగ్ మాయలో పడిపోతున్నారు. ఇందుకోసం పలు యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని ఇంట్లో నుంచి కదల కుండానే దందాలో దిగుతున్నారు. గతంలో ఎక్కడో హైదరాబాద్‌లోనో, మరే నగరంలోనో ఉన్న బుకీల ద్వారా ఫోన్లో బెట్టింగులు జరిగేవి. దీని వల్ల అప్పట్లో నామమాత్రంగానే యువత ఈ వైపు వెళ్లేవారు. కానీ.. ప్రస్తుతం అనేక యాప్స్ రావడంతో ఎక్కువ సంఖ్యలో యువత, నిరుద్యోగులు బానిసలుగా మారుతున్నారు.ఆన్‌లైన్ బెట్టింగులు పెరగ డంతో తెలంగాణ ప్రభుత్వం గతంలో పలు యాప్‌లను నిషేధించింది. దేశంలో అనేక రాష్ట్రాల్లో ఈ యాప్‌ల వినియోగం ఉండగా తెలంగాణలో పలు యాప్‌లపై నిషేధం ఉంది. అయినప్పటికీ యువత ఫేక్ లొకేషన్, ఫేక్ పిన్‌కోడ్‌తో నిషేధిత యాప్‌లు తెలంగాణలోనూ పనిచేసేలా చేస్తున్నారు. ఒక ప్రముఖ బెట్టింగ్ యాప్‌పై తెలంగాణలో నిషేధం ఉండగా యాప్‌లో రాష్ట్రాన్ని సూచించే చోట యువత ఇతర రాష్ట్రాల పేరు, ఇతర రాష్ట్రాల పిన్‌కోడ్ ఎంటర్ చేసి బెట్టింగ్ కాస్తున్నారు. బెట్టింగులో గెలిస్తే బ్యాం కు ఖాతాలో డబ్బులు జమవుతాయి. కాగా.. బెట్టింగుల ద్వారా వచ్చిన డబ్బుపై బ్యాంకుల్లోనూ నిఘా లేకపోవడంతో బెట్టింగు రాయుళ్లకు మంచి అవకాశంగా మారింది. జిల్లాలో ఆన్‌లైన్ బెట్టింగులతో పాటు ఆఫ్‌లైన్ బెట్టింగులు కూడా జోరుగా నడుస్తున్నాయి. గతంలో హైదరాబాద్, వరంగల్ వంటి నగరాల్లోనే ఈ తరహా బెట్టింగుల సంస్కృతి ఉండగా ప్రస్తుతం మండల కేంద్రాలు, గ్రామాలకు సైతం పాకింది.